# అన్ని వర్గాలకు అండగా సీఎం కేసీఆర్

● బీఆర్ఎస్‌ను గెలిపించాలి ● చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ ● పార్టీలో చేరికలు

భీమారం, నవంబర్ 8 : అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కార్యకర్తలు, నాయకులక పిలుపునిచ్చారు. బుధవారం మందమర్రిలో బూర్గుపల్లి లంబాడా కులస్తుల పెద్ద భూక్యా శంకర్ నాయక్‌తో పాటు, ఖాజీపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు విప్ సుమన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. 50 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య రాజ్ కుమార్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా రమేశ్ నాయక్, జలంపల్లి తిరుపతి, నీలాల తిరుపతి పార్టీ కండువా కప్పుకున్న వారిలో దుర్గం వంశీ, ప్యాగ క్రాంతి, గోదారి సురేందర్, దుర్గం సిద్ధార్థ్, దుర్గం మహేశ్, దుర్గం జగదీశ్, గోదారి శశి వదన్, విజ్జగిరి జీవన్, గోదారి శివరాజ్ పార్టీలోకి విప్ ఆహ్వానించారు.



భీమారం : బూర్గుపల్లి లంబాడా కులపెద్దకు కండువా కప్పిన బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్

**హోటల్ ప్రారంభం..**

భీమారం, నవంబర్ 8 : భీమారం మండల కేంద్రంలోని ఆరెపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న కేపీఆర్ కాంప్లెక్స్‌లో హోటల్‌ను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ అమర్ సింగ్ నాయక్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఆకుదారి రాజన్న, యూత్ నాయకులు ఆవుల సురేశ్ యాదవ్, దాసరి మణిదీపక్, ముదిరాజ్ సంఘం నాయకులు కొమురయ్య, చంద్రమౌళి, దుర్గయ్య, దబ్బాటి రాములు, బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.



మందమర్రి : సంక్షేమ పథకాలపై పాట సీడీని ఆవిష్కరిస్తున్న విప్ సుమన్

**గడపగడపకూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి**

మందమర్రి, నవంబర్ 8: తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు పరచిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవ వర్గ అభ్యర్థి, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ సూచించారు. మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ బీ1 కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన మహిళా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఇతర పార్టీలకు చెందిన వారు వార్డులలోకి వచ్చి లేనిపోని మాటలు చెబుతారని తెలిపారు. వారి మాటలను నమ్మవద్దని ప్రజలకు వివరించాలని తెలిపారు. మందమర్రి పట్టణంలో గతంలో ఉన్న పరిస్థితిని ప్రస్తుతం గల మార్పును ప్రజలకు వివరించాలన్నారు.

**సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై సీడీ ఆవిష్కణ...**

మందమర్రి పట్టణానికి చెందిన కళాకారులు రచించి స్వరపరచిన సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల పాట సీడీనీ బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కళాకారులతో కలసి ఆవిష్కరించారు. పట్టణానికి చెందిన జానపద కళాకారుడు రచించి స్వరపరిచగా గాలిపెల్లి తిరుపతి అనే మరో కళాకారుడు నిజం నిజం అనే పాట గానం చేశారు. కళాకారులను విప్ సుమన్ అభినందించారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి కెంగర్ల మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, ఓ.రాజశేఖర్, బడికెల సంపత్ కుమార్, బోరిగం వెంకటేశ్, నలువాల సమ్మయ్య, పల్లె నర్సింహులు, ఎర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి..**

చెన్నూర్, నవంబర్ 8: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెన్నూర్ పట్టణంలోని 17, 18వ వార్డుల్లోని రజకవాడ, కూరగాయల మార్కెట్, మేరవాడ, కుమ్మరిబొగుడ, గాలికుంట ఏరియా, ఉర్దూ స్కూల్ ఏరియా, ప్రధాన రహదారి, మంగళి బజార్ ఏరియాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు దోమకొండ అనిల్, జగన్నాథుల శ్రీను, రేవెల్లి మహేశ్, జోడు శంకర్, కమ్మల శ్రీను మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రుద్రబట్ల సంతోష్, ఖాజా ఖంరొద్దీన్, మానికరౌతు శంకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, గర్రెపల్లి వెంకటనర్సయ్య, నాయిని సతీశ్, ఆరీఫ్, మేడ సురేశ్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వేముల మహేందర్, కొండపర్తి వెంకటరాజం, ఎనగందుల ప్రశాంత్, జడల మల్లేశ్, నెన్నెల భీమయ్య, తగరం సంపత్, లాపాక నారాయణ, తగరం అశోక్, చకినారపు రాజేశ్, తలండి మురళి, రామడుగు విష్ణు, కమతం మురళి, రేవెల్లి రాజు, తిరుపతి సురేశ్, పాయిరాల బాపు, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..**

కోటపల్లి, నవంబర్ 8 : భారత రాష్ట్ర సమితితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మల్లంపేట సర్పంచ్ అక్కల మధూకర్, మేకల, గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ చైర్మన్ కొమ్ము అశోక్ యాదవ్ కోరారు. కోటపల్లి మండలంలోని మల్లంపేటలో ఇంటింటా ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంద్రకోట సాగర్, ఆరె వెంకటి, కామెర గోపాల్, కుమ్మరి రాజేందర్, ఆకుదారి పున్నం, చందు, కామెర పవన్ కుమార్, అంగూరి మల్లేశ్, పితాంబర్, జిల్లపల్లి యాదవ్, ఆకుదారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోటపల్లి : మల్లంపేట గ్రామంలో బీఆర్ఎస్ పోస్టర్లను విడుదల చేస్తున్న సర్పంచ్, నాయకులు

## చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా ప్రచారం



ఎల్ ఈడీ స్క్రీన్ ఉన్న వ్యాన్ వద్ద వార్డు ప్రజలు, నాయకులు

రామకృష్ణాపూర్, నవంబర్ 8: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 2వ వార్డు జోడుపంపుల ఏరియాలో ఎల్‌ఈడీ స్ర్కీన్ ఉన్న వ్యాన్ ద్వారా చెన్నూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అభివృద్ధిని వార్డు ప్రజలకు చూపించి ప్రచారం చేయడంతో మంచి స్పందన వచ్చింది. బుధవారం వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు ప్రచారం జోరుగా సాగింది. బుధవారం రెండో వార్డుకు ఎల్ ఈడీ స్ర్కీన్ వ్యాన్ రావడం జరిగింది. చెన్నూరు నియోజకవర్గంలో, క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అభివృద్ధి పనులు, నియోజకవర్గం మారి తీరుపై ప్రజలకు వివరించారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే చెన్నూరు అసెంబ్లీ అభ్యర్థి బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు వార్డు సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వేముల వెంకటేశ్, ఓసీఎం సతీశ్, ఎల్లయ్య, కొమ్ము శ్రీనివాస్, లక్ష్మయ్య, మహిళలు పాల్గొన్నారు.

## నేడు చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ నామినేషన్



బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్

చెన్నూర్, నవంబర్ 8: చెన్నూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తన నామినేషన్‌ను గురువారం రోజున దాఖలు చేయనున్నారు. చెన్నూర్ పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు చెన్నూర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో తన నామినేషన్‌ను వేయనున్నారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా, టీబీజీకేఎస్ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయాలి



కళాశాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ దావూద్ సులేమాన్

హాజీపూర్, నవంబర్ 8 : మండలంలోని గుడిపేట గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని పూర్తి చేయాలని వైద్య కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ దావూద్ సులేమాన్ అన్నారు. బుధవారం గుడిపేట గ్రామ శివారులో నిర్మాణ పనులను వైస్ ప్రిన్సిపాల్ డా. జితేందర్, అస్టిటెంట్ ప్రొఫెసర్‌డా. వీ మనోజ్ కుమార్‌తో కలిసి పనులను పరిశీలించారు. మ్యాప్‌ను పరిశీలించి ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు

## నిరుపేద యువతి వివాహానికి చేయూత

లక్షెట్టిపేట, నవంబర్ 8: మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన ఎంబడి సునీత తండ్రి చనిపోయాడు. ఆమె వివాహం నిశ్చయమైంది. వారిది పేదకుటుంబం కావడంతో ఆర్థిక సాయం కోసం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. శ్రీశివగణేశ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పాటిబండ్ల శ్రీరామమూర్తి తన మనుమరాలు హానిక పుట్టిన రోజును పురస్కరించుకొని సునీత వివాహానికి సుమారు రూ.15 వేల విలువైన పుస్తె మట్టెలు, పెండ్లి వస్త్రాలను అందించారు. ఈకార్యక్రమంలో సభ్యులు ప్రసన్న, సుమతి, ప్రభాకర్, ప్రసాద్, విజయలక్ష్మి, ధనలక్ష్మి, శ్రీనివాస్, లావణ్య, వైష్ణవి, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయసేవలను వినియోగించుకోవాలి

లక్షెట్టిపేట, నవంబర్ 8: లక్షెట్టిపేట న్యాయస్థానంలో నేడు నిర్వహించే న్యాయసేవ దినోత్సవాన్ని పురస్కరించుకొని అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ సూచించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక న్యాయస్థానంలో మీడియాతో మాట్లాడారు. నవంబర్ 9న న్యాయసేవా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా లక్షెట్టిపేట న్యాయస్థానంలో నమోదైన సివిల్, క్రిమినల్ కేసులకు ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించకుండా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ లీగల్ సెల్ సర్వీస్‌కు న్యాయమూర్తిగారు అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారని, ఈ అవకాశాన్ని లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, జన్నారం మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అక్కల శ్రీదర్, సత్యం, సునీత, న్యాయసేవా సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి గౌడ సంఘం మద్దతు



గౌడ సంఘ నాయకులు, యువకులతో ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్షెట్టిపేట, నవంబర్ 8: బీఆర్ఎస్‌కు, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావుకు లక్షెట్టిపేట పట్టణ గౌడ సంఘం మద్దతు ఉంటుందని ఆ సంఘం నాయకులు, యువకులు స్పష్టం చేశారు. లక్షెట్టిపేటలో బుధవారం ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో సంఘం సభ్యులు, యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, వెంకటస్వామి గౌడ్, కమలాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.